
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 23 మార్చి 2026

# ప్రైవేట్ భూముల్లో కాంట్రాక్టర్ అత్యుత్సాహం

- అడిగేది ఎవరు అంతా నా ఇష్టం ..ఆ కాంట్రాక్టర్ రూటే సపరేటు
- ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతల ప్రసన్నం తో కాంట్రాక్టుగా ఎదిగారు
- ప్రైవేటు భూముల్లో యదేచ్ఛగా సిమెంట్ రోడ్డు నిర్మాణలు
- కాంట్రాక్టర్ కు నియమ నిబంధన అసలు వంట పట్టవు .





కూడేరు, మార్చి 22 (అనంత ప్రభ)

కూడేరు మండలంలో ఓ కాంట్రాక్టర్ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులను ప్రసన్నం చేసుకుని కాంట్రాక్టర్ గా ఎదిగారు. ఐదేళ్ల క్రితం వైసిపి గాలి వేస్తున్న సమయంలో ఓ కాంట్రాక్టర్ గా మండల పరిధిలోని ప్రభుత్వ టెండర్లను దక్కించుకోవాలని ఎలాగైనా కాంట్రాక్టర్ గా అవతారం ఎత్తాల అనుకున్నాడు. అయితే ఇంకేముంది అంతలోనే ఆ కాంట్రాక్టర్ నియోజకవర్గ వైసిపి నాయకులను ప్రసన్నం చేసుకున్నాడు... తన నరనరాల్లో వైసిపి అభిమానం ప్రవహిస్తుందని నేను తెలుగుదేశం పార్టీ వ్యతిరేకినని మొదటి నుంచి కాంగ్రెస్ లో ఉన్న వాడినేనని ఏమంటే ఇప్పుడు వైసిపి నేనని రాజకీయ నాయకులకే మస్కా కొట్టి... అప్పట్లో వైసిపి అధికారం చేపట్టగానే మండలంలోని సచివాలయ బిల్డింగులు కాంట్రాక్ట్ గా నాసిరకంగా నిర్మాణ పనులు చేపట్టారు. అయితే ఇదిలా ఉండగా 2024 తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మనోడికి తెలుగుదేశం పార్టీపై అభిమానం పుట్టుకొచ్చింది. అయ్యయ్యో మొదటినుంచి నేను తెలుగుదేశం పార్టీ నేతలతో పార్టీ సామాజిక వర్గ ముఖ్య నేతలతో తిరిగినోన్ని మనిషి అయితే వైసీపీలో ఉన్నాను గాని మనసంతా టిడిపిలోనే ఉంది.. మీరు ఊ.. అంటే పచ్చ కండువా కప్పుకొని గుత్తేదారు పనులన్నీ చేస్తా అంటూ ఓ కాంట్రాక్టర్ తెదేపా నాయకులను బ్రతిమలాడుకోవడంతో కాంట్రాక్టు పనులన్నీ అతనికే ఒప్పు చెప్పినట్లు తెలుస్తోంది. దాంతో ఇటీవల ఆ కాంట్రాక్టర్ కూడేరు మండలంలో కాంట్రాక్టు పనులన్నీ నావేనిని అవి ప్రభుత్వం భూములైన సరే, ప్రైవేట్ భూములైన సరే, తెదేపా సానుభూతిపరులు ఆదేశిస్తే మాత్రం ఎంతటి కష్టమైన పని అయినా నిబంధనలు తుంగలో తొక్కి పక్కకు పెట్టి మరి కాంట్రాక్ట్ పనులు చేస్తానంటూ ఓ కాంట్రాక్టర్ ముందుకు వచ్చారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రయోజనాల కోసం ప్రజల ఆస్తులకు ఎటువంటి నష్టం కలిగించకుండా అభివృద్ధి పనుల కు నిధులను శాంక్షన్ చేయడంతో కూడేరు మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం శ్రీ సంగమేశ్వర దేవాలయ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం భక్తులు అభినందించాల్సిన విషయం అయినప్పటికీ సిమెంట్ రోడ్డు నిర్మాణంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా సిమెంట్ రోడ్డు నిర్మాణంలో ప్రైవేట్ భూములు కోల్పోయిన యాజమాన్లకు నష్టపరహాన్ని చెల్లించి సిమెంట్ రోడ్డు నిర్మాణాలు చేపట్టాలన్న ఇంకిత జ్ఞానం లేకుండా వెండితెరపై సినిమా టైటిల్ మాదిరిగా "అంతా నా ఇష్టం" అడిగేదేవరు..? అన్నట్టుగా రాజకీయ నాయకులు అండతో ఆ కాంట్రాక్టర్ యదేచ్ఛగా ప్రైవేటు భూముల్లో సర్వే నంబర్ 508 లో అక్రమంగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల కు సంకల్పించడం చాలా బాధాకరం, ప్రభుత్వ పరంగా శాశ్వత నిర్మాణాలు చేపట్టేటప్పుడు ఏ కాంట్రాక్టర్ అయినా ఆచితూచి ముందుకు అడుగు వేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుంది. అలాంటిది సర్వే నంబర్ 508 పట్టా భూమిలో యదేచ్ఛగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టానికి సంకల్పించారు. కాగా 508 కి ప్రభుత్వ భూమి ఆనుకొని ఉన్నప్పటికీ ఆ ప్రభుత్వ భూమి మీదుగా సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టకుండా సర్వేనెంబర్ 508 పట్టా భూమిలో సిమెంట్ రోడ్డు నిర్మాణాలు చేపట్టవచ్చా... చేపట్టకూడదనే కనీస పరిజ్ఞానం లేకుండా అధికార పార్టీ నాయకులు అండతో ఆ కాంట్రాక్టర్ సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి 508 లో ఎర్త్ వర్క్ పనులు మొదలుపెట్టినప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదంటే..ఆ రాజకీయ నాయకుల భయం ఎలాంటిదో ఇట్టే స్పష్టంగా అర్థం అవుతుంది. దాంతో రెవెన్యూ ఉన్నత అధికారులు స్పందించి ప్రైవేటు భూముల్లో పట్టా ల్యాండ్ లో అక్రమ సిమెంట్ రోడ్డు నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టర్లపై చర్య తీసుకుని భూ య-ాజమానులకు న్యాయం చేయవలసిందిగా బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు.

## అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను ఆదుకోండి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి





ఉరవకొండ, మార్చి 22 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం లోని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సమన్వయకర్త వై. విశ్వేశ్వర రెడ్డి ఉరవకొండ మండలంలోని అకాల వర్షాలతో దెబ్బతిన్న అరటి మొక్కజొన్న మిరప, పత్తి పంటలను శనివారం రోజున వై.విశ్వేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఇటీవల గత రెండు రోజులుగా ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలకు రైతులు వేసినటువంటి పలు పంటలు దెబ్బతిన్నాయి. దాంతో లక్షల లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వేల ఎకరాల్లో పంటల నేలకొరిగి రైతు కు పూర్తిగా ఆర్థికంగా నష్టం వాటిల్లిన వ్యవసాయ అధికారులు కనీసం పర్యవేక్షించిన పాపాన పోలేదని ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలు అక్కర్లేదని పట్టడం లేదని కేవలం రైతులపై కపట ప్రేమను చూపిస్తూ రైతులంటే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎంతసేపు అమరావతి టెండర్లు, విదేశీ పెట్టుబడులు పై ఉన్న ధ్యాస రైతులపై లేదని అకాల వర్షాలకు అరటి మొక్కజొన్న, బొప్పాయి లాంటి పలు రకాల పంటలు దెబ్బ తింటే రైతులకు కనీసం నష్టపరిహారాన్ని అందిస్తామన్న ఆలోచన కూడా లేకుండా రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని వై.విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. గత వైసిపి హయాంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు (క్రాప్ డ్యామేజీ కింద) నష్టపరిహారాన్ని అందించి రైతులను ఆదుకోవడం జరిగిందని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులను విస్మరించిందని గ్రామ పరిపాలన వ్యవస్థను ఆర్బికే సెంటర్లను నిర్వీర్యం చేసిందని రైతులు వేసుకున్న పంటల విధానాన్ని క్రాప్ బుకింగ్ నమోదు ఇలాంటి పనులను అస్తవ్యస్తంగా చేస్తూ పూర్తిగా రైతులను విస్మరించిందని రైతు ప్రయోజనలో ప్రభుత్వానికి పట్టడం లేదని వై.విశ్వేశ్వర రెడ్డి వ్యాఖ్యానించారు. అకాల వర్షాలతో వేల హెక్టార్లలో ఆర్థికంగా పంటలు దెబ్బతిన్న రైతులను ప్రకృతి వైపరీత్యాలకు మార్కెట్లకు వదిలేసిందని కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని రైతులు అరటి, మొక్కజొన్న, బొప్పాయి లాంటి పంటలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పూర్తిగా పంటలు దెబ్బ తింటే....రైతు ప్రయోజనాల కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా , పంటలకు మద్దతు ధర ప్రకటించకుండా రైతుల పట్ల, రైతు ప్రయోజనాల పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ (డబుల్ ఇంజన్ సర్కార్ తో) నిర్వాకంతో రైతులు పూర్తిగా ప్రభుత్వంపై నమ్మకం కోల్పోతున్నారని ఈ ప్రభుత్వం ఎంతసేపు టీవీలకు, పేపర్లకే, పరిమితం అవుతుందని క్షేత్రస్థాయిలో ఎక్కడ కూడా అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను ఆదుకునేలాగా కనిపించడం లేదని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్..




పుట్టపర్తి, మార్చి 22 (అనంత ప్రభ)

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ.. చోరీల నియంత్రణకు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ వినూత్న శ్రీకారం చుట్టారు..

జిల్లా వ్యాప్తంగా చోరీలను అరికట్టే విధంగా పోలీసులకు ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశారు. గతంలో చోరీలకు పాల్పడిన పాత నేరస్తుల యొక్క ప్రవర్తన వారు ప్రస్తుత ఎటువంటి జీవనం సాగిస్తున్నారు. అన్న కోణంలో నిత్యం వారిపై నిఘా పెట్టే విధంగా పోలీసులు అధికారులకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందులో భాగంగా ప్రతి వారంలో ఒక్కరోజు పోలీస్ స్టేషన్ కి పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఎస్పీ గారు పోలీసు అధికారులకు సూచించారు. అందులో భాగంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా పాత నేరస్తులతో పాటు ,రౌడీ షీటర్లు సైతం పోలీస్ స్టేషన్లో పిలిపించి కౌన్సిలింగ్ చేస్తున్నారు.

నేర ప్రవృత్తితో పాటు, చోరీలకు, పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## మార్చి 28న బుక్కాపురంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

### -- ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక



కర్నూలు , మార్చి 22 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలం బుక్కాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఈనెల మార్చి 28వ తేదీన ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ (వీ౹ూా) వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

ఈ సందర్భంగా ఆదోని నియోజకవర్గంలోని మండగిరి, ఇంద్రానగర్ ప్రాంతాల్లో మాదాస్ జగన్నాథ్ మాదిగ (మాజీ పట్టణ అధ్యక్షుడు, ప్రస్తుత టౌన్ ఇంచార్జ్) ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

ఈ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా

మ్మార్పీఎస్-ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి బండారి హనుమంతు మాదిగ,

జిల్లా కార్యదర్శి పీఎస్ వీరేష్ మాదిగ,

ఆదోని నియోజకవర్గ ఇంచార్జ్ బండారి గిడ్డయ్య మాదిగ,

టౌన్ కన్వీనర్ మణికంఠ మాదిగ,

టౌన్ కో-కన్వీనర్ దత్తు మాదిగ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మార్చి 28న ఆదోని నియోజకవర్గం నుండి ప్రతి ఒక్క మాదిగ సోదరులు పెద్ద సంఖ్యలో బుక్కాపురం గ్రామానికి చేరుకుని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎక్స్ కౌన్సిలర్ మారుతి మాదిగ, అంజి మాదిగ, తిప్పన్న మాదిగ, శాంత్ రాజు మాదిగ, వీరాంజి మాదిగ, అశోక్ మాదిగ, మంజు మాదిగ, విశ్వనాథ్ మాదిగ, భైరవ మాదిగ, శీను మాదిగ, ఈశ్వర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### -- 30 మంది లబ్ధిదారులకు రూ.12,63,680 అందజేత



ఆదోని , మార్చి 22 (అనంత ప్రభ)

సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదోని నియోజకవర్గంలో నిర్వహించారు. ఆదోని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు అన్న ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఆదోని నియోజకవర్గానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.12,63,680 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఉమాపతి నాయుడు అందజేశారు.

కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన తెలిపిన వివరాల ప్రకారం, గత 18 నెలల్లో ఆదోని నియోజకవర్గంలో మొత్తం 519 మంది లబ్ధిదారులకు సుమారు రూ.1,85,63,758 సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించబడింది. ఇంకా 267 మందికి రావాల్సిన చెక్కులు త్వరలో అందజేయబడనున్నట్లు తెలిపారు. అర్హులైన మరిన్ని లబ్ధిదారులకు సహాయం అందించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

ఆర్థికంగా బలహీన వర్గాలకు, ముఖ్యంగా ఆసుపత్రి చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని, పేద ప్రజల ప్రాణాలను కాపాడే ముఖ్యమైన సంక్షేమ చర్యగా ప్రభుత్వం దీనిని అమలు చేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఆదివారం రోజున ప్రత్యేక పూజలు



ఆత్మకూరు, మార్చి 22 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల పరిధిలోని పరిధిలోని పంపనూరు వెలిచినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆదివారం రోజున పాలాభిషేకం, పంచామృత అభిషేకం, అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహా-మంగళహారతి, పల్లకి సేవ మరియు కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమము" నిర్వహించడమైనది భక్తులు స్వామివారి అభిషేకం మరియు హోమము నందు పాల్గొనడమైనది


## తొలకరి వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న పంట



కూడేరు, మార్చి 22 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిదిలోనే జయపురం గ్రామం నందు రెండు రోజుగా ఈదురు గాలులతో కురుస్తున్న తొలకరి వర్షానికి గురువారం రోజున మొక్కజొన్న పంట పూర్తిగా నెలకొరిగింది. జయపురం గ్రామంలో రైతు జయమ్మ తనకున్నటువంటి మూడు ఎకరాలలో లక్షలు లక్షలు రూపాయలు వెచ్చించి మొక్కజొన్న పంట సాగు చేయగా పంట చేతికి వచ్చే సమయానికి గురువారం రోజున ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలు కురవడంతో మొక్కజొన్న పంట దెబ్బతింది.దాంతో రైతు కు పూర్తిగా ఆర్థిక నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. నేలకొరిగిన మొక్కజొన్న పంటను వ్యవసా-య అధికారులు పర్యవేక్షించి జరిగిన నష్టం పై ప్రభుత్వానికి నివేదికను పంపి ఆదుకోవాలని రైతు జయమ్మ వ్యవసాయ అధికారులను కోరారు

## రాష్ట్ర స్థాయిలో 41వ ర్యాంక్ సాధించి విశేష ప్రతిభ కనబర్చారు




ఆదోని , మార్చి 22 (అనంత ప్రభ)

ఆదోని ప్రాంతానికి చెందిన విద్యార్థి జి. స్నితిక్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 41వ ర్యాంక్ సాధించి మంచి ప్రతిభ చూపాడు. చిన్న వయస్సులోనే క్రమశిక్షణతో చదివి లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదలతో ఈ ఫలితం సాధించాడని గురువులు చెప్పారు. ఈ విజయంతో హోరి నవోదయ కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థి భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.

## ప్రపంచ జల దినోత్సవం లో హనుమంత రెడ్డి కి జాతీయ గుర్తింపు



కూడేరు, మార్చి 22 (అనంత ప్రభ)

కూడేరు మండలం పి.నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ హనుమంత్ రెడ్డికి ఎట్టకేలకు జాతీయ గుర్తింపు దక్కింది. శనివారం రోజు నిర్వహించిన ప్రపంచ జల దినోత్సవం "పానీ కి పహేలీ" క్విజ్ లో పి.నారాయణపురం గ్రామ సర్పంచ్ కుమ్మతి హనుమంత రెడ్డి జాతీయ స్థాయిలో విజేతగా నిలిచారు. సర్పంచ్ సంవాద్ యాప్ లో ఆధ్వర్యంలో జరిగిన ఈ క్విజ్‌లో దేశవ్యాప్తంగా పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు. నీటి సంరక్షణ, నీటి వనరుల సమర్థవంతమైన నిర్వహణపై తన అవగాహనను ప్రదర్శిస్తూ హనుమంత రెడ్డి ప్రతిభ చాటుకున్నారు. ఈ క్విజ్‌లో ఇతర రాష్ట్రాల నుంచి కూడా పలువురు విజేతలుగా నిలిచారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కుమ్మతి హనుమంత రెడ్డి, కర్ణాటక రాష్ట్రం నుంచి కృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్రం నుంచి కొత్త శ్రీవాణి, నక్కా ప్రశాంత్, గాండ్ల రమేష్, ఆలోతు హేమలత,గుజరాత్ రాష్ట్రం నుంచి చందన లక్ష్మణకుమార్ పంకజ్ బాయి,ఉత్తరాఖండ్ రాష్ట్రం నుంచి ప్రియాంక, అరుణాచల్ ప్రదేశ్ నుంచి టకర్ రీ విజేతలుగా నిలిచారు.గ్రామీణ స్థాయిలో నీటి పరిరక్షణకు చేపడుతున్న చర్యలకు ఈ విజయం మరింత ప్రోత్సాహాన్ని అందించనుంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు.భవిష్యత్‌లో కూడా నీటి వినియోగంపై అవగాహన పెంచుతూ, నీటి వనరుల సంరక్షణకు కృషి కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు.

## ఉదిరిపికొండ లో పయ్యావుల సోదర్ల ఆశీస్సులతో తో వైద్య శిబిరం



కూడేరు, మార్చి 22 (అనంత ప్రభ)

కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామంలో ఆర్థిశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మరియు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల తో సుమన్ టీవీ, రైతు టీవీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ను నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం కి ప్రముఖ వైద్యులు కొనంకి శ్రీధర్ చౌదరి హాజరు అయ్యి కీళ్ళ నొప్పులు, కాళ్ళు నొప్పులు, ఎముకలు నొప్పులు తో పాటు వ్యక్తి గత పరిశుభ్రత క్రింద కిషోర్ బాలికలకు ఉచితంగా శానిటీరి ప్యాడ్స్ ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొనంకి కిషోర్ చౌదరి మాట్లాడుతూ గ్రామం లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేసేవారే ఉంటారు. ఎప్పుడు ఏదో ఒక నొప్పితో బాధపడుతూనే ఉంటారు, కొందరు పెద్ద పెద్ద ఆసుపత్రి కి వెళ్లి ఎక్కువ డబ్బులు పోగొట్టుకుంటారు. కానీ పరిష్కారం అనేది మీ చేతిలోనే ఉన్నది. మీరు ఆకు పసర్లు అంటూ వ్యాది ముదిరేవరకు ఉంటే చివరికి కాళ్ళు నొప్పులు కోసం కాళ్ళను తీసివేసుకునే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉన్నది. అని తీయజేసినారు. సుమన్ టీవీ జిల్లా ఇంచార్జ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మనిషి ఆరోగ్యం గా ఉంటేనే ఏదైనా సాధించగలరని వారు తెలిపారు

## ఈద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు... ముస్లింలు పరస్పరం శుభాకాంక్షలు



ఆదోని , మార్చి 22 (అనంత ప్రభ)

ఆదోని మండల పరిధిలోని పెద్దతుంబలం గ్రామంలో ఈద్ సందర్భంగా రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గా ప్రాంగణంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అల్లాహ్‌ను ప్రార్థించారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకొని నమాజ్ ఆచరించారు.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం మరియు సామరస్య వాతావరణం నెలకొనాలని ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ జీప్ ఆలీ, హుస్సేన్ రఫీ, నవీ రసూల్, మక్బూల్, ఎల్డిన్ అన్వర్ భాషా, ఎల్డిన్ ఫరూక్, ఖాసీం మీరా తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఫోటో క్యాప్షన్:

పెద్దతుంబలం గ్రామంలో ఈద్ సందర్భంగా జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

## సంగమేశ్వర దేవస్థానం సిసి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం




కూడేరు, మార్చి 22 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మరియు పయ్యావుల శ్రీనివాసులు ఆశీస్సులతో కూడేరు మండల కేంద్రంలోని కలగల్ల రోడ్డు నుండి శ్రీ సంగమేశ్వర స్వామి గుడి వరకు 70 లక్షల రూ.. ప్రభుత్వ నిధులు వెచ్చించి సీసీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం రోజున భూమి పూజ చేసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక టీడీపీ నాయకులు సర్పంచ్ లలితమ్మ, బాట వెంకటేష్, సింగల్ విండో చైర్మన్ జయప్రకాశ్ గౌడ్, బొమ్మయ్య,, నారాయణస్వామి, అంకే ఎర్రిస్వామి, గొల్ల వెంకటేష్,కుమ్మర సుబ్రహ్మణ్యం, బొమ్మినేని శ్రీధర్ నాయుడు,సుధాకర్, రాయమ్మల వెంకటేష్, కుక్కపల్లి శంకర్, వంకాయల శీనా, రోగన్న గారి నాగరాజు, ముని, ముట్టల అక్కులప్ప,సీనా, బొమ్మగుంట రమేష్, వాటర్ శివ, సన్న, జనసేన రాము, మన్నల రామాంజినేయులు, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె ఆది కృష్ణమ్మకు విరుపాపురం ఆలయ కమిటీ ఆహ్వానం



ఆదోని , మార్చి 22 (అనంత ప్రభ)

ఆదోని మండలం విరుపాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ప్రాణ పునః ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్న సందర్భంగా, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఈ సందర్భంగా స్పందించిన గుడిసె ఆది కృష్ణమ్మ, స్వామివారి ఆశీస్సులతో మహోత్సవం విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. అలాగే తనవంతు సహాయంగా రూ.5,000/- విరాళాన్ని అందజేశారు.

ధార్మిక కార్యక్రమాలకు ఎప్పుడూ ముందుండి సహకరిస్తూ, ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న నాయకురాలిగా గుడిసె ఆది కృష్ణమ్మ చేస్తున్న సేవలను గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు

## 127వ రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగింపు, రాజకీయ పార్టీల స్పందన కోరిన జేఏసీ

ఆదోని , మార్చి 22 (అనంత ప్రభ)

కుటుంబ సమేతంగా దీక్షలో కూర్చున్న పగడాల కోదండ కర్నూలు పశ్చిమ ప్రాంతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు నిలయంగా ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోని ప్రాంతంగా ఉందని, ప్రజల ఆకాంక్ష మేరకు ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు ఈరోజుతో 127వ రోజుకు చేరుకున్నాయి.

ఈ దీక్షకు సంఘీభావం తెలపడానికి ఆదోని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, సీపీఐ నాయకుడు వీరేష్, బీజేపీ నాయకులు రమేష్ యాదవ్, పగడాల కిరణ్, విద్యార్థి సంఘం నాయకులు నాగరాజ్, ఎంఆర్పీఎస్ నాయకుడు బండారి హనుమంతు, దాసరి నరేష్ తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు. ఆదోని జిల్లా ప్రకటించే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని వారు జేఏసీ నాయకులకు సూచించారు.

కర్నూలు పశ్చిమ ప్రాంత ప్రజలకు నీరు, వైద్యం, విద్య, ఉపాధి, రవాణా, భూ సమస్యలు వంటి మౌలిక అవసరాల పరిష్కారం కోసం ఆదోని జిల్లాను తక్షణమే ప్రకటించాలని నాయకులు కోరారు. ఈ డిమాండ్‌తో ఇప్పటికే పట్టణ




బంద్‌లు, ఐదు నియోజకవర్గాల్లో బంద్‌లు, వంటావార్పు కార్యక్రమాలు, యువగళం స్థూపం వరకు పాదయాత్రలు, బైక్ యాత్రలు, రాజకీయ నాయకుల ఇళ్ల ముట్టడులు నిర్వహించినప్పటికీ అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి స్పందన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

ఐదు నియోజకవర్గాలను ప్రాతినిధ్యం వహించిన నాయకులు ప్రజల రుణం తీర్చుకోవాలని జేఏసీ డిమాండ్ చేసింది. ప్రజల ఓట్లతో పదవులు పొందుతున్న రాజకీయ నాయకులు ఇప్పుడు ప్రజల అవసరాలైన విద్య, వైద్యం, నీరు, ఉపాధి సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు.

ఈరోజు జరిగిన 127వ రోజు రిలే నిరాహార దీక్షలో కుటుంబ సమేతంగా పగడాల కోదండ పాల్గొన్నారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు పగడాల జానకమ్మ, పగడాల అనిల్ కుమార్, పగడాల శైలజమ్మ, పగడాల మమత, ఆర్. భాగ్యశ్రీ, ఆర్. సాయి పల్లవి, పగడాల అనిత్య, పగడాల ఈశా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పగడాల కోదండ, బీడీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుడు పగడాల రమేష్ మాట్లాడుతూ "ఆదోని జిల్లా సాధనే మా అంతిమ లక్ష్యం" అని తెలిపారు.

ఈరోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్, రామాంజనేయులు, వైపి నాగరాజు, సుగుణమ్మ, గోవిందరాజులు, హైకోర్టు అడ్వకేట్ బి. రామాంజనేయులు, బీఎస్పీ నాయకుడు రామలింగయ్య, గుమ్మాల బాలస్వామి, జగన్, నరేష్ యాదవ్, దాసరి నరేష్ తదితరులు పాల్గొని దీక్షను విజయవంతం చేశారు.

## పెద్దతుంబలం గ్రామంలో వీధి కుక్కల బెడద -- చిన్నారి పై దాడి, గ్రామస్తుల ఆందోళన

ఆదోని మండలం పెద్దతుంబలం గ్రామంలో శనివారం రోజు ఒక బాధాకర ఘటన జరిగింది. ఐదవ తరగతి చదువుతున్న 10 సంవత్సరాల చిన్నారి బుర్ర లక్ష్మి ఇంటి ముందు నిలబడి ఉండగా ఒక్కసారిగా వీధి కుక్క వచ్చి కరిచింది. దీంతో గ్రామంలో భయం, ఆందోళన నెలకొంది.

దాడి జరిగిన తర్వాత చిన్నారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించి మూడు ఇంజెక్షన్లు ఇచ్చారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ గ్రామంలో పిల్లలు బయటికి రావడానికి భయపడుతున్నారు.

గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ గ్రామంలో వీధి కుక్కలు వందల సంఖ్యలో తిరుగుతున్నాయని తెలిపారు. పిల్లలు బడికి వెళ్లాలంటే తీవ్ర భయంతో వెళ్తున్నారని, కొంతమంది తల్లిదండ్రులు పిల్లలను బయటకు పంపడానికే వెనుకాడుతున్నారని చెప్పారు. ఇదే పరిస్థితి కొనసా-గితే పిల్లలు చదువు మానేయాల్సిన పరిస్థితి రావచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

కాబట్టి ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో తిరుగుతున్న వీధి కుక్కలను



పట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలించే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి పిల్లల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పిల్లల భద్రత కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని పెద్దతుంబలం గ్రామస్తులు, తల్లిదండ్రులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

## నోటి పూతతో బాధపడుతున్నారా..? ఈ టిప్స్ ఫాలో అయితే త్వరగా తగ్గుతాయ్..!



చాలా మంది నోటి అల్సర్లతో ఇబ్బందిపడుతూ ఉంటారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. శరీరంలో వేడి ఎక్కువ అవ్వడం, అధిక ఒత్తిడికి గురవడం, డీహైడ్రేషన్, నిద్రలేమి, విటమిన్ బి12, సి లోపం, వైరల్, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల కారణంగా నోటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. నోటి పూత నోటి లోపల, చిగుళ్ల అడుగుభాగం, బుగ్గలు, పెదవులు, నాలకపై కూడా వస్తూ ఉంటుంది. నోటు పూత ప్రాణాంతకం కానప్పటికీ.. వీటి కారణంగా తీవ్రమైన నొప్పి ఉంటుంది. నోటి పూత ఉంటే..కనీసం లిక్విడ్ ఫుడ్ తీసుకోవడానికీ కష్టంగా ఉంటుంది. కొన్ని ఇంటి చిట్కాలతో నోటి పూతను సులభంగా తగ్గించుకోవచ్చు. అవేంటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

తేనె..

నోటి ఆల్సర్లను తగ్గించడానికి తేనె ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. నోటి పూత ఉన్నచోట తేనె రాయండి. తేనెలోని యాంటీమైక్రోబియల్ గుణాలు బ్యాక్టీరియాను నాశనం చేసా-యి. తేనెలోని పోషకాలు.. సహజగుణాలు నోటి లోపల తేమ ఉండేలా చేసి, అల్సర్ల వల్ల పొడిబారిన చర్మానికి ఉపశమనాన్ని కలిగిస్తాయి. తేనెలో చిటికెడు పసుపు కలిపి అప్లై చేస్తే.. మీకు మరింత త్వరగా రిజల్ట్స్ వస్తాయి.

కలబంద..

మన చర్మానికి కలబంద వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు. నోటి పూతను తగ్గించడానికి కలబంద సమర్థవంతంగా పని చేస్తుంది. మీరు నోటి పూతతో బాధపడుతుంటే.. తాజా కలబంద గుజ్జును వాటిపై అప్లై చేయండి. కలబందలోని యాంటీసెప్టిక్ గుణాలు.. నోటి అల్సర్ల నుంచి త్వరగా ఉపశమనం ఇస్తాయి.

గసగసాలు..

శరీరంలో వేడి పెరిగినా.. నోటి అల్సర్లు వస్తాయి. మన బాడీలో వేడిని తగ్గించడంలో గసగసాలు సహాయపడతాయి. ఒక టేబుల్ స్పూన్ పొడిచేసిన గసగసాలకు, అంతే పరిమాణంలో పంచదారను జతచేసి, సమస్య తగ్గే వరకు రోజూ రెండు లేదా మూడు సార్లు తీసుకుంటే త్వరగా తగ్గుతాయి.

నెయ్యి..


నెయ్యి వాపును తగ్గిస్తుంది, నోటి అల్సర్లతో బాధపడేవారికి.. నెయ్యి గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. మీ వేలితో కొద్దిగా స్వచ్ఛమైన నెయ్యి తీసుకొని అల్సర్‌లపై రాయండి. కొద్దిసేపు అలాగే ఉంచి, ఆ తర్వాత సాధారణ నీటితో మీ నోటిని శుభ్రం చేసుకోండి. రోజుకు ఒక్కసారైనా ఇలా చేస్తే.. మీ త్వరితగతిన ఉపశమనం లభిస్తుంది. నమలడం వల్ల ఈ సమస్య దూరం అవుతుంది.

AP 4PG 23 -3- 2026 MONDAYqxp_Layout 1 23-03-2026 06:56 AM Page 4






# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?



కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరవైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com